పిల్లలు కోసం బైబిలు

సమర్పించు

# యేసు జననం



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot
Alastair Paterson

దత్త చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసిన వారు: Paul Prabhakar P.

సమర్పించిన వారు: Bible for Children
www.M1914.org

©2024 Bible for Children, Inc.
లైసెన్స్: మీరు ఈ కథనాన్ని అమ్మనంత కాలం దీనిని కాపీ చేయడానికి లేదా ప్రింట్ చేయడానికి మీకు హక్కు ఉంటుంది.



చాలా కాలం క్రితం, దేవుడు గాబ్రియేలు అనే దేవదూతను మేరీ అనే మధురమైన యూదు యువతి వద్దకు పంపెను. అతను ఆమెతో, “నీవు ఒక కోమారుడిని కందువు, ఆయనికి యేసు అని పేరు పెట్టుము. ఆయన సర్వోన్నతుడైన కుమారుడు అని పిలువబడతాడు. ఆయన శాశ్వతంగా పరిపాలిస్తాడు” అని చెప్పెను.

“ఇది ఎలా సాధ్యము?” అని ఆశ్చర్యముతో ఆ అమ్మాయి అడిగింది. “నేను ఏ పురుషునితో కలవలేదు.” ఆ బిడ్డ దేవుని నుండి వచ్చును అని దూత మరియతో చెప్పెను. మానవ తండ్రి ఆయనకు ఉండరు.



అప్పుడు ఆ దేవదూత మరియతో ఆమె బంధువు ఎలీసబెతు వృద్ధాప్యంలో ఒక బిడ్డను కలిగి ఉందని చెప్పెను. ఇది కూడా ఒక అద్భుతం. వెంటనే, మరియ ఎలీసబెతు ను సందర్శించింది. వారు కలిసి దేవుణ్ణి స్తుతించారు.



యోసేపు అనే ఒక వ్యక్తితో వివాహం కోసం మరియ ప్రధాన చేయబడెనున. మరియ ఒక బిడ్డకు పుట్టబోతుంనాడు అని తెలుసుకున్న యోసేపు విచారముతో ఉండెను. అతను ఆ పుట్టబోవు బిడ్డకు తండ్రి పేరు అని అనుకున్నాడు.



ఒక స్వప్నమందు, దేవుని దూత యేసేపుకు
ఆ పుట్టబోవు బిడ్డ దేవుని కుమారుడు అని
చెప్పి మరియ యేసు చూసుకోనుటకు
సహాయం చేయమని చెప్పెను.



యోసేపు దేవునిని నమ్మి మరియు విధేయత చూపాడు. అతను తన దేశ ధర్మశాస్త్రమునకు విధేయత చెప్పెను. కొత్త ధర్మశాస్త్రము కారణంగా, అతను మరియు మరియ తమ పన్నులు చెల్లించడానికి వారి స్వస్థలమైన



బెత్లెహేకు వెళ్ళెను.

మరియ తన బిడ్డను
కనడానికి సిద్ధంగా ఉంది.
కానీ యోసేపుకు ఎక్కడా
గది దొరకలేదు. సత్రాలన్నీ
నిండి ఉన్నాయి.



చివరికి యోసేపు ఒక పశువుల పాకను కనుగొనెను. అక్కడ యేసు శిశువు జన్మించెను.  అతని తల్లి అతన్ని పశువుల తొట్టిలో పరుండ పెట్టెను, అది సాధారణంగా జంతువుల ఆహారాన్ని పెట్టే ప్రదేశం.



సమీపంలో, గొర్రెల కాపరులు నిద్రిస్తున్న తమ మందలను కాపలా కాస్తున్నారు. దేవుని దూత ప్రత్యక్షమై వారికి అద్భుతమైన వార్త చెప్పింది.




దావీదు పట్టణం మందు నేడు మీ కొరకు రక్షకుడు
జన్మించియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.
“ఆ శిశువు తొట్టిలో పండుకొనియుండ మీరు
కనుగొంటారు.”


అకస్మాత్తుగా, మరెన్నో ప్రకాశవంతమైన దేవదూతలు కనిపించి,
దేవుణ్ణి స్తుతిస్తూ, “సర్వోన్నత స్థలాల్లో దేవునికి
మహిమ, ఆయనకిష్టమైన మనుషులకు
భూమి మీద శాంతి
సమాధానాలు
కలుగు గాక!”.

గొర్రెల కాపరులు తొందరుగా ఆ స్థలమునకు వెళ్ళి. శిశువును చూసిన తర్వాత, దేవదూతలు యేసు గురించి ఏమి చెప్పిన మాటలు ప్రతి ప్రచారం చేశారు.



నలభై రోజుల తర్వాత, యోసేపు మరియు మరియ యెరూషలేములోని ఆలయానికి యేసును తీసుకువచ్చారు. అక్కడ సుమెయోను అనే వ్యక్తి శిశువు బట్టి దేవుని ని స్తుతించెను, అప్పుడు వృద్ధురాలైన అన్నామరొక దేవుని సేవకురాలు దేవునికి కృతజ్ఞతలు చెలించెను.





యేసు దేవుని కుమారుడని, వాగ్దానం చేయబడిన రక్షకుడని ఇద్దరికీ తెలుసు. యోసేపు రెండు పక్షులను బలి ఇచ్చాడు. పేదలు ప్రజలు పుట్టిన శిశువును దేవునికి సమర్పించేటప్పుడు తప్పని సరిగా బలి అర్పించాలి అని దేవుని ధర్మశాస్త్రం చెప్పెను.





కొంత సమయం తర్వాత,
ఒక ప్రత్యేక నక్షత్రం
జ్ఞానులను తూర్పు
దేశం నుండి
యెరూషలేమునకు
నడిపించెను.

“యూదుల రాజుగా జన్మించిన
వాడు ఆయన ఎక్కడ ఉన్నాడు?”
వారు అడిగెను. “మేము ఆయనను
పూజించవచ్చితిమి.”

హేరోదు రాజు జ్ఞానుల గురించి విన్నాడు. కలవరపడి, యేసును కనుగొన్నప్పుడు చెప్పమని వారిని అడిగాడు. “నేను కూడా వచ్చి ఆయనను పూజించుదునని” అని హేరోదు చెప్పేను. కానీ అతను అబద్ధం చెప్పాడు. హేరోదు యేసును చంపాలనుకున్నాడు.



చిన్న శిశువుతో యోసేపు మరియు
మరియ కచ్చితముగా ఏ ఇంటిలో ఉన్నారో
అక్కడకి జ్ఞానులను నక్షత్రం నడిపించింది.
ఆరాధనలో మోకరించి, ఆ ప్రయాణికులు
యేసుకు బంగారం మరియు పరిమళ
ద్రవ్యాలను బహుమానంగా ఇచ్చారు.



దేవుడు రహస్యంగా ఇంటికి తిరిగి
వెళ్ళమని జ్ఞానులను హెచ్చరించెను.
హేరోదుకు కోపం వచ్చింది. యేసును
చంపుటకు సంకల్పించుకొని, ఆ దుష్ట
పాలకుడు బేత్లెహేములోని మగ
శిశువులందరినీ చంపేశాడు.



కానీ హేరోదు దేవుని
కుమారునికి ఏ హాని
చేయలేకపోయెను! కలలో
హెచ్చరించిన దాని ప్రకారం
యోసేపు మరియు
మరియ యేసును
ఈజిప్టులో సురక్షితంగా
తీసుకువెళ్ళెను.



హేరోదు చనిపోయినప్పుడు
యోసేపు ఈజిప్ట్ నుండి
మరియ మరియు
యేసును తిరిగి వెనకకు
తీసుకువచ్చెను.



వారు గలిలయ సముద్రానికి సమీపంలో
ఉన్న నజరేతు అనే చిన్న పట్టణంలో నివసించారు.

యేసు జననం

బైబిలు, దేవుని వాక్యం నుండి కధ

లో కనుగొనబడింది

మత్తయి 1-2, లూకా 1-2

“నీ వాక్కులు ప్రవేశించడంతోనే వెలుగు వస్తుంది.”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.